నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,3 జనవరి 2025



# ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలి

**– గ్రీవెన్స్ పోర్టల్‌ను ప్రతి రోజూ పరిశీలించాలి – విభాగాధిపతులతో కమిషనర్ భావన**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో ప్రజలు అందజేసే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, అలాగే ఫిర్యాదులపై క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలని కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ భావన అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కాకినాడ నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్)పై సమీక్షించారు. ముఖ్యంగా గ్రీవెన్స్ పోర్టల్‌ను అన్ని విభాగాల అధికారులు కచ్చితంగా పరిశీలించాలని సూచించారు. వాటిలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. గ్రీవెన్స్ పోర్టర్ వినియోగం, వాటిలో పొందుపరిచిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ, పబ్లిక్ హెల్త్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, యూపీఐ విభాగాల సమస్యలను ఆయా సెక్షన్ల ఉన్నతాధికారులు పరిష్కరించాలని సూచించారు. ఆన్ లైన్ యూజర్స్ కంప్లైంట్స్ ఎలా పరిష్కరిస్తున్నారనే అంశంపైనా కమిషనర్ భావన ఆరా తీశారు. ప్రతి రోజూ మూడు సార్లు గ్రీవెన్స్ పోర్టల్‌ను కచ్చితంగా చూసి, అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని కోరారు. కాకినాడ నగర ప్రజలు సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి నారా లోకేష్‌లకు అందజేసే అర్జీలను సకాలంలో పరిష్కరించి ఆన్ లైన్ లో పొందుపరచాలని తెలిపారు. గ్రీవెన్స్ పోర్టల్‌లో ఉన్న సమస్యలను ప్రతి రోజూ పరిశీలించాల్సిన బాధ్యత ఆయా విభాగాధిపతులదేనన్నారు. గ్రీవెన్స్ పోర్టల్‌లో సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన అర్జీలను పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, మేనేజర్ సత్యనారాయణ, టీపీఆర్వో శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ‘జాతీయ ఉపాధి హామీ పథకం’ నిధులతో రహదారుల పనులు

**– సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశం**

**ప్రత్తిపాడు,మేజర్‌న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన రోడ్ల పనులు మొదలుపెట్టి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.
జిల్లా కలెక్టర్ షణ్మోహన్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గురువారం ప్రత్తిపాడు మండలంలోని ప్రత్తిపాడు,వేములపాలెం, పెద్దిపాలెం, ఉత్తరకంచి గ్రామాల్లో పర్యటించారు. తొలుత జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లోని ఆక్సిజన్ ప్లాంట్, గైనిక్, మెటర్నిటీ, చిన్న పిల్లలు వార్డులను, మరుగుదొడ్లను పరిశీలించి, వైద్య అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసుతి వార్డులో వైద్య సేవలు పొందుతున్న మహిళతో మాట్లాడి హాస్పిటల్ ద్వారా అందుతున్న సేవలు, వైద్యుల ప్రవర్తన, భోజన వసతి వంటి వివరాలను ఆరా తీశారు. అనంతరం లంపకలోవ మీదుగా వేములపల్లి చేరుకుని గ్రామంలోని మండల ప్రజాపరిషత్ పాఠశాలను పరిశీలించారు. నూతన పాఠశాల భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించి నూతన పాఠశాల భవనం నిర్మాణ సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఏపీఈడబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్



ఆదేశించారు. అనంతరం పెద్దిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలోని వార్డులు, మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అదేవిధంగా ఉత్తరకంచి గ్రామంలో పల్లె పండుగ పంచాయతీలో భాగంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారితో ముచ్చటించారు. చిన్నారులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతి దినం సక్రమంగా పౌష్టికాహారాన్ని అందించాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు.అనంతరం ప్రత్తిపాడు తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి, నూతన భవనానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో ప్రత్తిపాడు మండలంలో మంచి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రత్తిపాడు శాసనసభ్యులు సూచనలు మేరకు ప్రత్తిపాడు మండలానికి సంబంధించి వివిధ గ్రామాలను ఆనుకుని ఉన్న గిరిజన ఆవాసాలకు అనుసంధానంగా ఉన్న ప్రాంతాలలో బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. ప్రధానంగా గోకవరం, లంపకలోవ నుంచి రౌతుపాలెం, వేములపాలెం, పెద్దిపాలెం నుంచి ఉత్తరకంచి ఉన్న గ్రామాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. వేములపాలెంలో 1969 లో నిర్మించిన ఎంపీపీ స్కూల్‌కు సంబంధించి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను పంపించి నూతన భవన నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డీసీహెచ్ఎస్ డా.ఎస్.స్వప్న, ప్రత్తిపాడు సీహెచ్సీ వైద్య అధికారి డా. డి.సౌమ్య మైకెల్, ప్రత్తిపాడు తహసీల్దార్ ఎం.సూర్యప్రభ, ఎంపీడీవో ఎం.వీ.ఆర్. కుమార్ బాబు, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ సీహెచ్.రత్నం రాజు, పెద్దిపాలెం పీహెచ్సీ వైద్య అధికారి డా.యశస్వీ కొండేపూడి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** విద్యార్థులలో దాగి ఉన్న శాస్త్రీయ దృక్పథం ను పెంపొందించాలని ఎంపీడీవో వెంకట్రామన్ అన్నారు. గురువారం మహాత్మా గాంధీ జూనియర్ కళాశాలలో ఎంఈఓ లు వరప్రసాద్, పచ్చా సాహెబ్‌లు అధ్యక్షతన నిర్వహించిన మండల సైన్స్ ఫేర్ (విద్యా వైజ్ఞానిక ప్రదర్శన)లో ముఖ్య అతిథులుగా మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, కరస్పాండెంట్ సెక్రటరీ పిఎస్. రాజులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరిలో సైన్స్ పై ఆశక్తి, అవగాహన పెంచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. విద్యార్థులు శాస్త్రీయ ఆలోచన కలిగి ఉండాలన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మక నైపుణ్యాలను ప్రోత్సాహించాలని కోరారు. తదనంతరం మండలంలో వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలించి, విద్యార్థుల నైపుణ్యాలను ప్రశంసించారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కాబడిన ప్రాజెక్టులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉచ్చిలి & వెలిచేరు, ఎం.జి. ఎయిడెడ్ పాఠశాల, ఉషా అకాడమీ ర్యాలీ, మహర్షి విద్యానికేతన్ ఆత్రేయపురం. మండల స్థాయిలో ఎంపిక చేయబడిన ఈ పాఠశాలల ప్రాజెక్టులు ఈ నెల 4వ తారీఖున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పి.గన్నవరంలో జరుగు జిల్లాస్థాయి పోటీలకు పంపబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ బి.వెంకటేశ్వర రావు, పి.డిలు నాగబాబు, రవిరాజ, మండలంలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు దినసరి వేతనం 300 రూపాయలు వచ్చేలా చర్యలు తీసుకోవాలి - ఎంపిడిఓ





**అల్లవరం, మేజర్ న్యూస్ :** స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లుకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఀడిఓ బి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ తాజా మార్గదర్శకాలు మేరకు ఉపాధి హామీ పనులు చేసే జాబ్ కార్డు హోల్డర్స్ అందరికీ రోజుకు రూ.300 వేతనం జమ అయ్యేలా ఫీల్డ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రూ.300 వేతనంకు అర్హత వచ్చేలా పని గంటలు ఉండాలని, మస్టర్ వెరిఫికేషన్‌లో కూలీల హాజరులో తేడాలుంటే ఫీల్డ్ అసిస్టెంట్లుపై చర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, ఏపిఓ శ్రీను బాబు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఎపిఎన్జీవో క్యాలెండర్-2025 ఆవిష్కరణ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి తూ.గో.జిల్లా ఎపీఎన్‌జిజివో అధ్యక్షులు గుద్దటి రామ్మోహన్, జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ తదితరులు గురువారం జిల్లా కలెక్టర్ షగిలి షాన్మోహన్‌ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్‌చే ఉమ్మడి తూ.గో.జిల్లా 2025 వ సం.పు నూతన ఎన్‌జీజీవో క్యాలెండరును అవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తు.గో.జిల్లా ఎపీఎన్‌జిజివో అధ్యక్షులు గుద్దటి రామ్మోహన్, జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రినివాస్, జిల్లా సహాధ్యక్షుడు మట్టపర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తి బాబు, సరేల్ల చంద్రరావు, కుడుపూడి ప్రసాద్, జిల్లా కోశాధికారి పద్మ మీనాక్షి మరియు కాకినాడ టౌన్ ఎన్‌జిజివో అధ్యక్షులు అరదాడి సత్తిరాజు, కార్యదర్శి వై.రామకృష్ణ మరియు కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి.జయలక్ష్మి, తూ.గో.జిల్లా మహిళా విభాగం చైర్ పెర్సన్ సుజాత మరియు కార్యవర్గ సభ్యులు, ఆర్ & బి ఉద్యోగుల అసోసియేషన్ కార్యదర్శి నాగేశ్వరరావు మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల పనులను సకాలంలో పూర్తి చేయాలి

**– అధికారులను ఆదేశించిన కలెక్టర్ షణ్మోహన్**



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన రోడ్ల పనులు మొదలుపెట్టి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గురువారం ప్రత్తిపాడు మండలంలోని ప్రత్తిపాడు, వేములపాలెం, పెద్దిపాలెం, ఉత్తరకంచి గ్రామాల్లో పర్యటించారు. తొలుత జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లోని ఆక్సిజన్ ప్లాంట్, గైనిక్, మెటర్నిటీ, చిన్న పిల్లలు వార్డులను, మరుగుదొడ్లను పరిశీలించి, వైద్య అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసుతి వార్డులో వైద్య సేవలు పొందుతున్న మహిళతో మాట్లాడి హాస్పిటల్ ద్వారా అందుతున్న సేవలు, వైద్యుల ప్రవర్తన, భోజన వసతి వంటి వివరాలను ఆరా తీశారు. అనంతరం లంపకలోవ మీదుగా వేములపల్లి చేరుకుని గ్రామంలోని మండల ప్రజాపరిషత్ పాఠశాలను పరిశీలించారు. నూతన పాఠశాల భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించి నూతన పాఠశాల భవనం నిర్మాణ సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఏపీఈడబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పెద్దిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలోని వార్డులు, మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అదేవిధంగా ఉత్తరకంచి గ్రామంలో పల్లె పండుగ పంచాయతీలో భాగంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారితో ముచ్చటించారు. చిన్నారులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతి దినం సక్రమంగా పౌష్టికాహారాన్ని అందించాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు. అనంతరం ప్రత్తిపాడు తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి, నూతన భవనానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో ప్రత్తిపాడు మండలంలో మంచి పనులు చేపట్టడం జరిగిందన్నారు.

గౌరవ ప్రత్తిపాడు శాసనసభ్యులు సూచనలు మేరకు ప్రత్తిపాడు మండలానికి సంబంధించి వివిధ గ్రామాలను ఆనుకుని ఉన్న గిరిజన ఆవాసాలకు అనుసంధానంగా ఉన్న ప్రాంతాలలో బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. ప్రధానంగా గోకవరం, లంపకలోవ నుంచి రౌతుపాలెం, వేములపాలెం, పెద్దిపాలెం నుంచి ఉత్తరకంచి ఉన్న గ్రామాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. వేములపాలెంలో 1969 లో నిర్మించిన ఎంపీపీ స్కూల్ కు సంబంధించి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను పంపించి నూతన భవన నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డీసీహెచ్ఎస్ డా. ఎస్.స్వప్న, ప్రత్తిపాడు సీహెచ్సీ వైద్య అధికారి డా.డి. సౌమ్య మైకెల్, ప్రత్తిపాడు తహసీల్దార్ ఎం.సూర్యప్రభ, ఎంపీడీవో ఎంవీఆర్. కుమార్ బాబు, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ సీహెచ్. రత్నం రాజు, పెద్దిపాలెం పీహెచ్సీ వైద్య అధికారి డా.యశస్వీ కొండేపూడి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ‘ఆట’ నూతన క్యాలెండర్-2025 ఆవిష్కరణ



**ఎటపాక, మేజర్ న్యూస్ :** ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ నూతన క్యాలండర్–2025 ను గురువారం అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం తహసిల్దార్ కారం సుబ్బారావు మండల విద్యా శాఖ అధికారి – 2 సరియం రాజు ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తహసీల్దార్ కారం సుబ్బారావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల అభివృద్ధికి, యువతకు ఉద్యోగ అవకాశాలు సాధించే విధంగా అలాగే చెడు అలవాట్లకు లోను కాకుండా చైతన్యమంతం చేయాలని అన్నారు.మండల విద్యా శాఖ అధికారి – 2 సరియం రాజు మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి వారి అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆట రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి కణితి రామకృష్ణ, మండల అధ్యక్షులు కాక రాజు, ప్రధాన కార్యదర్శి కాక శివశంకర్, మండల ఉపాధ్యక్షులు కట్టం వెంకటేశ్వర్లు, పూరి కిరణ్ కుమార్, గుంపెన్నపల్లి అచ్చమ్మ, పాయల తులసి, గొంది లక్ష్మి, బంగారు శారద, కాంతమ్మ, ఊకే వసంతలక్ష్మి, పూనెం రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాలువలో పడి వ్యక్తి మృతి

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రధాన పంట కాలవలో పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని వద్దిపర్రు గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై ఎస్.రాము తెలిపిన వివరాల ప్రకారం పెరవలి మండలం మల్లేశ్వరంకు చెందిన మేడిది శ్రీను (40) అనే అతను గల్ఫ్‌లో ఉంటున్నాడు. గత నెల 31న తిరిగి వచ్చిన వెంటనే పిల్లలను చూసేందుకు వదిన ఇంటి వద్దకు వచ్చాడు. గురువారం ఉదయం బయటికి వెళ్లి వస్తాను అని చెప్పి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో బంధువులు పరిసరాలన్నీ గాలించారు. చివరకు సమీపంలో ఉన్న పంట కాలవులో అతని మృతదేహం లభ్యమయింది. వెంటనే వదిన వీరవల్లి వెంకటలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## వ్యవసాయ పథకాలు - సాంకేతిక పరిజ్ఞానంపై నేడు అవగాహన సదస్సు

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ఆధునిక వ్యవసాయం సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు శుక్రవారం మండల పరిధిలోని ఈతకోట ఆర్.కే. రైస్ మిల్ ఆవరణలో అవగాహనా సదస్సు ఏర్పాటు చేసిన ట్లు మండల వ్యవసాయ అధికారి బి.మీనా కుమారి ఓ ప్రకటనలో తెలిపారు. ఈతకోట పాత చక్రవర్తి రైస్ మిల్ పక్కన ఆర్.కే. రైస్ మిల్ గ్రౌండ్ నందు జరుగుతుందని, మండలంలోని అన్ని గ్రామాల రైతులకు సదస్సు నందు ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేయవలసిన తీరుతెన్నులు గూర్చి అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, నీటి వినియోగ సంఘం అధక్షులు, డైరెక్టర్‌లు, ఎంపిపి, జెడ్పిటిసి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులకు హాజరవ్వాలని ఆహ్వానించారు. ఈ సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## ఆల్ పర్పస్ బిల్డింగును ఆపకండి

**– గ్రామ సభలో శ్రీరామ శెట్టి బలిజ సంఘం వినతి పత్రం**



**యు.కొత్తపల్లి,మేజర్‌న్యూస్ :** గురువారం కొమరగిరి గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామసభలో గ్రామ సెక్రెటరీ, గ్రామ సర్పంచ్‌లకి శ్రీరామ శెట్టి బలిజ సంఘం వారి ఆధ్వర్యంలో ఆల్ పర్పస్ బిల్డింగ్ ఆపవద్దు అంటూ వినతిపత్రం అందజేశారు. అనంతరం వాళ్లు మాట్లాడుతూ గతంలో పాత సెక్రటరీ ఆల్ పర్పస్ బిల్డింగ్ కోసం పర్మిషన్ లెటర్ ఇచ్చినప్పటికీ, ప్రస్తుత సెక్రటరీ అది పనిచేయదు అంటూ ఆపు వేశారని గతంలో కలెక్టరేట్లో కూడా వినతిపత్రం ఇచ్చామని వారు తెలిపారు.

తాము రామాలయం కడుతున్నామనేది అసత్యమని, తాము ఆల్ పర్పస్ బిల్డింగే కడుతున్నామన్నారు. దయచేసి మా యందు దయ ఉంచి మా గ్రామానికి ఆల్ పర్పస్ బిల్డింగ్ కోసం కృషి చేయాలని జిల్లా అధికారులను కోరుతున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శిని వివరణ అడగ్గా జిల్లా అధికారుల దృష్టిలో ఉందని, గతంలో పంచాయతీ సెక్రెటరీ ఇచ్చిన తీర్మానంలో ఒక క్లారిటీ లేదని ఆయన అన్నారు.

# గోదావరి పుష్కరాల నేపథ్యంగా అభివృద్ధి

**– స్థానికుల అంగీకారంతోనే రోడ్ల విస్తరణ**
**– ఇప్పటికే పెట్రోలు బంకు ఏర్పాటు, త్వరలో గ్రీన్ బాండ్స్**
**– స్వచ్ఛ సర్వేక్షన్‌లో సింగిల్ డిజిట్ కోసం ప్రయత్నాలు**
**– మీడియా సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని నగర అభివృద్దే లక్ష్యంగా నగరపాలక సంస్థ పనిచేస్తుందని కమిషనర్ కేతన్ గార్గ్ చెప్పారు. గురువారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో పాత్రికేయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ కేతన్ గార్గ్ మీడియా ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. రానున్న పుష్కరాలకు సంబంధించి రెండు పర్యాయాలు ఉన్నతస్థాయి సమావేశాలు ఏర్పాటు చేశామని ఆయన గుర్తుచేశారు. 2027లో జరిగే పుష్కరాలకు ఇప్పటినుంచే ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టడం జరుగుతుందన్నారు..ఘాట్ ల విస్తరణ, కొత్త ఘాట్ ల ఏర్పాటు, ఘాట్ లకు వచ్చే ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ, డ్రైనేజి, వంటి అంశాలపై దృష్టి పెడుతున్నట్లు ఆయన చెప్పారు. రోడ్ల విస్తరణకు సంబంధించి స్థానికుల అంగీకారం తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటున్నట్లు ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కార్పొరేషన్‌కి ఆదాయం పెంచుకోడానికి , తగిన మార్గాలను అన్వేషిస్తున్నట్లు కమిషనర్ కేతన్ గార్గ్ చెప్పారు. ఇప్పటికే పెట్రోలు బంకు క్వారీ ఏరియాలో ప్రారంభించామని ఆయన గుర్తుచేశారు. అలాగే గ్రీన్ బాండ్స్ జారీచేయాలని కూడా నిర్ణయించామని, ప్రభుత్వం నుంచి అనుమతి కూడా లభిస్తుందని, త్వరలోనే గ్రీన్ బాండ్స్ జారీ చేస్తామని ఆయన తెలిపారు. ఆస్తి పన్ను బకాయిలు, ఖాళీస్థలపై పన్ను వసూలుపై దృష్టి పెట్టడం వలన రు. 58కోట్ల రూపాయల రెవెన్యూ వచ్చిందని ఆయన తెలిపారు. 45కోట్ల రూపాయలతో సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుచేయడానికి ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. మార్కెట్స్, కమ్యూనిటీహాల్స్, మున్సిపల్ షాప్స్ వంటి వాటి ద్వారా ఆదాయం పెంచుకోడానికి చూస్తున్నామన్నారు. కన్సర్వేన్సీ లైన్స్ ద్వారా ఆదాయం రాబట్టే చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

రు.65నుంచి రు.75 కోట్ల రూపాయలతో ఇంజనీరింగ్ విభాగం తరపున మౌలిక వసతుల కల్పనకు పనులు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. పార్కులు, రోడ్లు, డ్రైన్స్ స్ట్రీట్ లైట్స్ వంటివి అభివృద్ధి పరచనున్నట్లు కమిషనర్ చెప్పారు. స్వచ్ఛత సర్వేక్షన్‌లో కార్పొరేషన్ చేస్తున్న కృషికి సింగిల్ డిజిట్ గుర్తింపు వస్తుందని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ వెంకట రమణ, ఎస్ ఈ పాండురంగారావు, సిపి కోటయ్య, హెల్తాఫీసర్ డా. వినూత్న, మేనేజర్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ శృంగార వల్లభుని సన్నిధిలో తహశీల్దార్ వెంకటలక్ష్మీ ప్రత్యేక పూజలు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలంలో చినతిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ శృంగా వల్లభ స్వామి సన్నిధిలో బుధవారం మధ్యాహ్నం పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేదపం డితులు పెద్దింటి నారాయణాచార్యులు స్వాగతం పలికి స్వామి వారి దర్శనం కల్పించి అనంతరం వేదాశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## రాష్ట్ర స్థాయి క్రియ పిల్లల పండుగ క్రీడలలో రాజవొమ్మంగి విద్యార్థుల ప్రతిభ



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఇటీవల కాకినాడ జెఎన్టియులో జరిగిన రాష్ట్ర స్థాయి క్రియ పిల్లల పండుగ క్రీడలలోరాజవొమ్మంగి జిల్లా పరిషత్ విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. పాఠశాల నుండి 60 మంది విద్యార్థిని విద్యార్థులు క్రీడలలో పాల్గొని కన్సల్టేషన్ లో రెండవ స్థానం కైసం చేసుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డివి గోపాలకృష్ణ తెలిపారు. జానపద నృత్యాలు, చిత్రలేఖనం, మట్టి బొమ్మలు తయారు చేయడం, ఏకపాత్రభినయం, కోలాటం, అంతర్జాలంలో అన్వేషణ, క్విజ్ పోటీలలో ప్రతిభ కనపరచడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులను అందజేశారు. విద్యార్థులకు తరిపిదు ఇచ్చిన కొండబాబు, రాజమ్మ, సిహెచ్ శివ కృష్ణాలను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్, కమిటీ సభ్యులు,ఉపాధ్యాయులు ఉన్నారు.

## మల్లేశ్వరం రెవెన్యూ సదస్సులో తొమ్మిది అర్జీలు




**పెరవలి, మేజర్ న్యూస్ :** మల్లేశ్వరం గ్రామంలో జనవరి రెండవ తేదీ గురువారం మండల తాసిల్దార్ డి అచ్యుత్ కుమారీ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు జరిగినది. ఈ సదస్సులో భూమి సర్వే కి సంబంధించి ఏడు అర్జీలు, ఇళ్ల స్థలాలు కావాలని రెండు అర్జీలు, రేషన్ కార్డుకు ఒక అర్జీ మొత్తం తొమ్మిది అర్జీలు వచ్చినవి. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ డి అచ్చుతకుమారి తో పాటు పెరవలి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పులిదిండి పావని, వీఆర్వో లు పాలపర్తి వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, గ్రామ సర్వేయర్ కామేష్, ఎంపీటీసీ కోటిపల్లి దేవికారాణి, గ్రామ వైస్ సర్పంచ్ బొలిశెట్టి పట్టాభి రామారావు, పాములపర్తి కృష్ణమూర్తి, మేడిచర్ల బుజ్జి ,మేడ్చల్ శివ మొదలగు నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో 15 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేయటం జరిగింది

**– రాష్ట్రంలో 65 శాతం ఉచిత ఇసుకను జిల్లా నుంచి అందించాం**
**– పల్లె పండుగ కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులు సంక్రాంతి నాటికి పూర్తి చేస్తాం**
**– జిల్లాలో 2 లక్షల 52 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసిరు –580 కోట్లు రైతులు అందజేశాం**
**– జిల్లాలో 531 కి.మీ. లక్ష్యానికి గాను ఇప్పటివరకు 187 కి.మీ. గుంతలను పూడ్చాం**
**– జిల్లాలో చేపట్టి అమలు చేస్తున్న ప్రగతి లక్ష్యాలను వివరించిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ :**రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న ఉచిత ఇసుకను జిల్లాలో 15 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేయటం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడుతో కలిసి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానాన్ని మరింతగా ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చే విధంగా డీసెల్ టేషన్, పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆ మేరకు సెమిమెకానిక్ విధానం ద్వారా 52.82 లక్షల మెట్రికా టన్నుల లక్ష్యంగా ముందు కెళుతున్నామన్నారు. పబ్లిక్ హియరింగ్ అనంతరం మార్చి మొదటి వారంలో అందుబాటులో కి తేనున్నామన్నారు. రాష్ట్రంలో సరఫరా అయ్యే వాటిలో జిల్లా నుంచి 65 శాతం సరఫరా అవుతోందన్నారు. ఇసుక సరఫరా ఏజెన్సీలుకాల పరిమితి ముగిసిందని, నూతన ఏజెన్సీలు వస్తే మరింత ఇసుక లభ్యత అందుబాటులో ఉంటుందన్నారు.

**– ధాన్యం కొనుగోలు..**ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి జిల్లాలో 2 లక్షల 52 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసిరు. రూ.580 కోట్లు రైతులు ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో చాలా కాలంగా పెండింగ్లో ఉన్న 146 ఎఫ్.పి షాపులకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. ఈ షాపులను రోస్టర్ ప్రకారం,రిజర్వేషన్ ప్రాతిపదికలపై అందజేయడం జరుగుతుందన్నారు.

– రోడ్లు భవనాలు శాఖ ద్వారా:– ఆర్అండ్బి రహదారులకు గుంతలు పూడ్చే ప్రక్రియలో భాగంగా జిల్లాలో 531 కిలోమీటర్ల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 187 కిలోమీటర్లు పూర్తి చేయటం జరిగిందన్నారు. మిగిలిన మూడు వారాల్లో పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

–ఎన్ఆర్ఈజీఎస్ :– జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్ క్రింద పల్లె పండుగ కార్యక్రమం ద్వారా సీసీ రోడ్స్, డ్రైన్స్ కు అత్యంత ప్రాధాన్యతనిస్తూ జిల్లాలో ఎన్ టైటిల్మెంట్ రు.88 కోట్లు కు గాను మరింత వేగవంతంగా పనులు పూర్తయ్యేందుకు రు. 142 కోట్ల రూపాయల మంజూరు చేయగా 50 శాతం పనులు పూర్తయ్యాయి అన్నారు. పల్లె పండుగ లక్ష్యాలను సంక్రాంతి నాటికి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రు.లక్ష రూపాయలు మాత్రమే డ్రైన్స్ నిర్మాణం చేపట్టాలని విషయానికి గాను, రు.10 లక్షల రూపాయలతో చేపట్టే డ్రైన్స్ కు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. జిల్లాలో స్వయం సహాయక సంఘ గ్రూపులు ఆర్థికంగా శక్తివంతంగా ఉన్నాయన్నారు. జిల్లాలో డయిరీ యూనిట్స్, ఎస్ హెచ్ జి, పౌల్ట్రీ, పీఎంఈజీపి అభివృద్ధి చేయడం ద్వారా ఎస్ హెచ్ జి గ్రూప్స్ మరింత ఆర్థికంగా బలోపేతం చెందుతాయన్నారు. జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ ఇంటింటి సర్వే ప్రారంభించామన్నారు. దీని ద్వారా వారి ఆర్థిక స్థితిగతులు మరింత మెరుగుపడతాయి అన్నారు. రీ సర్వేలో భాగంగా జిల్లాలో 272 రెవెన్యూ గ్రామాలకు గాను 190 గ్రామాల్లో ఈ సర్వే పూర్తయిందన్నారు. రీ సర్వేలో భాగంగా మిగిలిన 72 గ్రామాల్లో మండలంలో ఒక గ్రామాన్ని తీసుకొని ఈ సర్వే ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కింద జిల్లాలో 170 పెన్షన్లు ఆరోగ్య సంబంధిత పెన్షన్లుగా అందించి రాష్ట్రంలో ప్రథముగా నిలిచామన్నారు. జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్ని ప్రభుత్వ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని అమలు చేస్తున్నామన్నారు.

అర్బన్లోరానున్న పుష్కరాలు దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి కార్యక్రమాల్ని చేపడుతున్నట్లు చెప్పారు.జిల్లాలో 286 చోట్ల రెవిన్యూ సదస్సు షెడ్యూలు వెయ్యడం జరిగిందని, ఇప్పటి వరకు 230 గ్రామాలలో చేపట్టిన సదస్సు లలో 2903 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. వాటిలో 1041 పరిష్కరించునట్లు తెలిపారు. ఆర్వోఆర్ 865, రీసర్వే 726. పౌర సేవలు 670,ఇతరములు 269 అభ్యర్ధనలు ఉన్నాయన్నారు. 272 రెవెన్యు గ్రామాలలో ఇప్పటి వరకు 190 రెవిన్యూ గ్రామాల్లో సర్వే పూర్తీ చేశాం. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధిహామీ పథకం కింద 666 సీసీ రోడ్డు పనులకు 131 కిమి.లకు రూ.65 కోట్ల 63 లక్షల అంచనాతో మంజూరు చేయడం జరిగింది

రూ .33 కోట్ల 17 లక్షల తో 320 పనులు పూర్తి చేశాం. మరో 320 పనులు పురోగతి లో ఉన్నాయి. జిల్లాలో మినీ గోకులం క్యాటిల్ షేడ్స్ 678 చేపట్టగా వాటికీ రూ.1559 లక్షల40వేలతో మంజూరు చేయడం జరిగింది. 234 పనులు పూర్తి కాగా, 429 పనులు పురోగతిలో ఉన్నాయి. హర్టికల్చర్ 381 రైతులకి చెందిన 652 హెక్టార్ల లో 47,877మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కెనాల్ బండ్పై 381పనులు చేపట్టడం, 27507 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో ఎంఎస్ఎంఎస్ సర్వే జరుగుతుందని, ఇది మేజర్ ఇండస్ట్రీస్తో టైఅప్ అయి ఉంటాయన్నారు. జిల్లాలో కార్పెంటరీ క్లస్టర్ఏర్పాటు త్వరలో ప్రారంభించుకోవడం జరుగు తుందన్నారు. పరిశ్రమల అభివృద్ధిలో భాగంగా కలవచర్ల లేఔట్ ప్రారంభమైందని దానికి సంబంధించి అప్రోచ్ రోడ్లు అందుబాటులోకి తెస్తామన్నారు. పోలవరం జీలుగుమిల్లి జాతీయ రహదారి ఏర్పాటుకు ప్రతిపాదన సిద్ధమయ్యే అన్నారు. అదేవిధంగా కొవ్వూరు పట్టిసీమ గోదావరి బండ్ రహదారి అభివృద్ధికి త్వరలో భూసేకరణ చేపట్టే దిశగా చర్య చేపట్టనున్నామన్నారు. బొబ్బిలంక ధవలేశ్వరం హేమగిరి రహదారికి అంచనాలు రూపొందించడం జరిగిందని ఇందుకు పార్లమెంట్ సభ్యులు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని సుమారురు. 120 కోట్లు అవసరం కానున్నాయన్నారు.ఇప్పటికే ఏడిపి పిఆర్ రోడ్లు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు.స్మశాన వాటికకు అవసరమైన పనులను ఎన్ఆర్ఈజీఎస్లో చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో, టాయిలెట్స్, ఆర్ఓ ల్యాండ్స్ న్యూట్రి గార్డెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని పాఠశాలలో వసతి గృహాలు ఖాళీస్థలాల్లో న్యూట్రి గార్డెన్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## ఎస్ఎంసి కమిటీ సభ్యులకు శిక్షణ తరగతులు




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పాఠశాలల యొక్క అభివృద్ధి, ఎస్ఎంసి కమిటీ చేపట్టాల్సిన విషయాలు, వారి బాధ్యతలను తెలిపేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల నిర్వహణ కమిటీ శిక్షణా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సామర్లకోట మండల విద్యాశాఖ అధికారులు వై.శివరామకృష్ణయ్య, పి పుల్లయ్యలు ఆధ్వర్యంలో పాఠశాల నిర్వహణ కమిటీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సామర్లకోట మండలంలోని ఐదు స్కూల్ కాంప్లెక్స్ కు చెందిన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, పాఠశాల ఎస్ఎంసి కమిటీ సభ్యులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం సామర్లకోట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో శిక్షణ పొందిన ఆర్పీలు ప్రధానోపాధ్యాయులకు, ఎస్ఎంసి కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్,సభ్యులకు శిక్షణను నిర్వహించి పాఠశాల అభివృద్ధికి, ఎస్ఎంసి కమిటీ సభ్యులు చేపట్టాల్సిన విధి నిర్వహణకు సంబంధించి వివరించారు. సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు వైస్ శివరామకృష్ణయ్య పీ పుల్లయ్య మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం కమిటీ సమావేశాలు నిర్వహణ పాఠశాల అభివృద్ధి ప్రణాళికలను సామాజిక తనిఖీ పాఠశాల అభివృద్ధిని ప్రజల భాగస్వామ్యంతో చేసే కార్యక్రమాల గురించి వివరించారు. ముఖ్యంగా పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెరిగే విధంగా ఎస్ఎంసి కమిటీ తీసుకోవాల్సిన చర్యలు గురించి ప్రాముఖ్యంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యు మీనా మాధురి, తోటకూర సాయి రామకృష్ణ, ఎస్.ఆర్. పి శివ, రిసోర్స్ పర్సన్ కెవి శ్రీనివాస్ కేఎస్ శేఖరం పి శ్రీ కవిత మండల పరిధిలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాధంలో మహిళకు తీవ్ర గాయాలు



సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట శివారు ప్రత్తిపాడు వెళ్లే సీబిఎం జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ ను లారీ డీ కొట్టిన సంఘటనలో పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామానికి చెందిన కంచు వరాలమ్మ(55) అనే మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. లారీ బైక్ ను వెనుక నుండి డీకొట్టి, మహిళా కాళ్ళపై నుండి లారీ ఎక్కడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. వరాలమ్మా అక్క మృతి చెందగా ఆమె చిన్న కార్యం సందర్భంగా బైక్ పై పెద్దాపురం మండలం కట్టమూరు నుండి అన్నవరం సమీపాన కోడూరు వెళ్లి వస్తుండగా సామర్లకోటలో ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన వరాలమ్మను చికిత్స నిమిత్తం సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి స్థానిక పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.

## నూతన సంవత్సరం సందర్భంగా వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు




కిర్లంపూడి,మేజర్న్యూస్ : కృష్ణవరం టోల్ప్లాజా జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీలులో భాగంగా నూతన సంవత్సర వేళ పోలీసులు తనిఖీల్లో భాగంగా మంగళవారం సిఐ వై ఆర్ కే శ్రీనివాస్, కిర్లంపూడి ఎస్సై జి సతీష్ కానిస్టేబుల్స్తో వాహనాలు తనిఖీ చేస్తుండగా అర్ధరాత్రి సుమారు ఒంటి గంటన్నర సమయంలో విశాఖవైపునుండి రాజమండ్రి వెళుతున్న కారును ఆపగా రోడ్డు ప్రక్కకు తీసుకున్నట్టుగా నటించి డ్రైవర్ ఒక్కసారిగా వాహనాన్ని ముందుకు పోనివ్వడంతో కారుకు ముందుగా ఉన్న ఇద్దరు కానిస్టేబుళ్లను కారు ఢీకొని దూసుకుపోయింది. ఒక కానిస్టేబుల్ ని హాస్పటల్లో చేర్చగా మరో కానిస్టేబుల్కు గాయాలు అయ్యాయి. ఉత్తరప్రదేశ్ కి చెందిన కారును రాజనగరం సమీపంలో కెనాల్ రోడ్ లో వదిలి డ్రైవర్ పరారయ్యాడు.

## ఎమ్మెల్యేచే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ





**కాకినాడ రూరల్,మేజర్న్యూస్ :** కాకినాడ రూరల్ నియోజక వర్గంలో నాలుగో దఫా 14 మందికి సుమారు 14 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పంపిణీ చేశారు. కాకినాడ గుడారిగుంటలో గల కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ కార్యాలయం వద్ద నియోజకవర్గం పరిధిలో సుమారు 14 మందికి 14 లక్షల 5 వేల 479 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా మంజూరు అయిన చెక్లను పంతం చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అభివృధికి పెద్ద పీట వేస్తూ, ఆర్థిక భారంతో ఉన్నా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు.

# రావులపాలెం మండల సైన్స్ ఫెయిర్





రావులపాలెం, మేజర్ న్యూస్ : విద్యార్థి దశ నుంచే సైన్స్పై అవగాహనా కలిగి ఉండాలని తహసీల్ధార్ ముక్తేశ్వరావు పేర్కొన్నారు. గురువారం రావులపాలెం బాలికోన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రదర్శనను ఎస్ఏంసి ఛైర్మన్ కోట సోమేశ్, జెడ్పిటిసి కుడుపూడి శ్రీనివాస్, తహసీల్ధార్ ముక్తేశ్వరావు, ఎంపిడిఓ ఈ.మహేశ్వరావు చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భముగా వీరు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించడానికి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగ పడతాయని, ఇవి విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో ఇరవై రెండు పాఠశాలలు పాల్గొన్నాయి. ఈ ప్రదర్శనలో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థి విభాగం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఊబలంక నుండి యెన్.నిఖిల్ విజయ్ కుమార్ రెడ్డి ప్రథమ స్థానం, విద్యార్థి గ్రూపు విభాగంలో ఏ.దుర్గా సాయి మరియు ఏ.నోబిదర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఊబలంక కు ద్వితీయ స్థానం లభించగా, ఉపాధ్యాయ విభాగం నుండి టి.స్వామి నాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవరపల్లికి ప్రథమ శ్రేణి రాగా, ప్రైవేటు యాజమాన్యం విద్యార్థి విభాగం లో ఏ.ఉమా కార్తీక్, ఎస్.వి.జి. ఊబలంక ప్రథమ శ్రేణి రాగా, విద్యార్థి గ్రూపు విభాగం నుండి ఎస్.ఈశ్వరి మరియు ఎస్.సంజన రావులపాలెం ప్రగతి స్కూల్ కాగా, ఉపాధ్యాయ విభాగం నుండి బి.హేమ దుర్గాదేవి ఎస్.వి.జి.స్కూల్ ఊబలంక ప్రథమ శ్రేణి గెలుపొందారు. ఈ సైన్స్ ప్రదర్శనకు న్యాయ నిర్ణేతలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల రావులపాలెం లెక్చరర్లు విశ్వకనకం మరియు బి.నారాయణరావు వ్యవహరించారు. సైన్స్ ప్రదర్శనలో గెలుపొందినవారికి ఎస్సై చంటి, ఏఎల్ఎస్సి కోఆర్డినేటర్ రమేష్ బాబు, మండల విద్యాశాఖ అధికారులు ఆర్.యెన్.కుమార్, బి.శ్రీనివాసరాజు చేతులు మీదుగా మెమెంటో లు, సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఏంసి ఛైర్మెన్ నందం వీరవెంకట సత్యనారాయణ, ఇతర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపాల్, పాఠశాలల ఎస్ఎంసి చైర్మన్లు, ఎంఆర్సి సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి





**– జిసిసి చైర్మన్కు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినతి**

రంపచోడవరం, మేజర్ న్యూస్ : గిరిజన ప్రాంతంలో యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పల్లాల రాజ్కుమార్రెడ్డి విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం గిరిజన సహకార సంస్థ (జీసిసి) ఛైర్మెన్ కిడారి శ్రావణ్ కుమార్, ప్రణవ్ గోపాల్, వుడా (విశాఖ పట్నం) ఛైర్మెన్ ను వారి క్యాంపు కార్యాలయంలో కలిసి పుస్తకాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. రాజ్కుమార్రెడ్డి పల్లాల తెలిపారు. ఆదివాసి ఉద్యోగుల సంఘం నాయకులు లంకెల మధు కుమార్ అసిస్టెంట్ ప్రొఫెసర్తో కలిసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు నామినేటెడ్ పదవులు కల్పించారని, అలాగే ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వెయ్యాలని విజ్ఞప్తి చేశారు. కాగా గిరిజన సహకార సంస్థ సేల్స్ మెన్ లు, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రతీ మండలం పరిధిలో జిసిసి సూపర్ మార్కెట్ ఏర్పాటు చెయ్యాలని, గ్రామాలలో ఉన్న జిసిసి డిపోలలో సెల్స్ మెన్ లు కొరత భర్తీ చేసి, రేషన్ సరుకులతో పాటు కిరాణా సరుకులు అందించి అవకాశం కల్పిస్తే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో పర్యటించాలని ప్రజలకు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, అటవీ ఉత్పత్తుల పై అవగాహన కల్పించి అక్కడే చిన్న పరిశ్రమలు కల్పించి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా ముందుకు సాగాలని తెలపగా సానుకూలంగా పరిశోధించి ప్రతి సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాను, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటాను, గిరిజన సహకార సంస్థ, ఉద్యోగులకు ఒక రోజు ప్రజాదర్బార్ నిర్వహిస్తానని, అభివృద్ధి కొరకు ఉన్నత అధికారులతో సంప్రదించి కృషి చేస్తానని తెలిపారు. మారేడుమిల్లి మండలంలో బొడ్లంక యువత నిర్వహించే "సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్" ప్రారంభోత్సవం సందర్భంగా అహ్వాణ పత్రం అందజేశారు. టోర్నీ విజేతలకు నగదు బహుమతులు అందజేస్తామని సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## పింఛనుదారులకు అనువుగా పింఛన్ల పంపిణీ



**– స్పౌజ్ కేటగిరీ పింఛన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** పింఛనుదారులకు అనువుగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ చేయడమే తెలుగుదేశం, జనసేన, భాజపా ప్రభుత్వ ధ్యేయంగా పాలన సాగిస్తున్నామని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో టిడిపి కార్యాలయంలోస్పౌజ్ కేటగిరీ జగ్గంపేటలో కోరుమిల్లి రాజేశ్వరి, కింతాడ పార్వతి, ముగ్గ ముత్యాలమ్మ, దురుపూడి రత్నం తదితరులకు పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకంలో భాగంగా సామాజిక భద్రత పింఛన్లు ఎక్కువమందికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వం చర్యలు చేపట్టి, పింఛన్ల పంపిణీలో స్పౌజ్ కేటగిరీ తీసుకొచ్చిందన్నారు.ఇప్పటికే పింఛను తీసుకుంటున్న భర్త చనిపోయిన వెంటనే భార్యకు ఏ నెలకు ఆ నెలే పింఛను మంజూరు చేయాలనే స్పౌజ్ కేటగిరీ విధానాన్ని ప్రజా ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిందన్నారు. ఈ కేటగిరీలో జగ్గంపేట టౌన్ కు 4 పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. శ్రీకాకుళం పర్యటనలో భాగంగా నవంబర్ నెలలో ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన విధంగా స్పాంజ్ కేటగిరీ డిశంబరు నెల నుండే అమలుచేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. నవంబరు 1 తేదీ నుంచి డిశంబర్ 15 వ తేదీ వరకూ స్పౌజ్ కేటగిరీలో రాష్ట్రంలో 5402 మంది పింఛను అందించడం జరిగిందని చెప్పారు.అంతేకాకుండా వివిధ కారణాలతో గత మూడు నెలల కాలంలో రాష్ట్రంలో పింఛన్లు తీసుకోలేని వారికి మూడు,రెండు నెలల మొత్తాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, జీను మణిబాబు, బిజెపి జగ్గంపేట ఇంచార్జ్ దాట్ల కృష్ణ వర్మ, బచ్చుల సుధీర్, పంచాయతీ కార్యదర్శి రాజన్ రాజు, సత్యం రాజా, పంచాయతీ సిబ్బంది. సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

## డ్రిప్పు స్ప్రింకర్ల పైపులు రైతులకు అందజేసిన ఎంపీటీసీ పెద్దిరాజు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం రైతులకు సబ్సిడీ పై మంజూరు చేసిన వ్యవసాయ పరికరాలను ఎంపీటీసీ పెద్దిరాజు గురు వారం అందజేశారు.బిందు సేద్యం కొరకు డ్రిప్ పరికరాలు, స్ప్రింక్లర్ పైపులు ప్రభుత్వం రైతులకు సబ్సిడీ మీద ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం అందచేస్తున్న నాణ్యతగల పైపుల కొరకు కావలసిన రైతులు సచివాలయంలో వ్యవసాయ అసిస్టెంట్, హార్టికల్చర్ అసిస్టెంట్లకు దరఖాస్తులు అందజే యాలని పెద్దిరాజు తెలిపారు.

## నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలు సీజ్



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** స్థానిక మారుతీ సెంటర్,పాత బస్టాండ్ వద్ద ఎస్సై జి.సురేంద్ర తన సిబ్బందితో వాహనాల తనిఖీ నిర్వహించారు.నెంబరు ప్లేట్,హెల్మెట్ లేని ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.రానున్న సంక్రాంతి నేపధ్యంలో ప్రమాదాలను నివారించేందుకు ఈ తనిఖీలు చేయనున్నట్లు తెలిపారు.ప్రతీ వాహనదారుడు తమ వాహనాలకు నెంబర్ప్లేట్లు పెట్టుకోవాలన్నారు.నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్సై కౌన్సిలింగ్ ఇచ్చారు.

## మండల స్థాయి విద్య-వైజ్ఞానిక ప్రదర్శనలో శ్రీ వివేకానంద పాఠశాల విజయపరంపర



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హై స్కూల్లో డిసెంబర్ 31న నిర్వహించిన మండల స్థాయి విద్య-వైజ్ఞానిక ప్రదర్శనలో శ్రీ వివేకానంద పాఠశాల, సామర్లకోటకు చెందిన విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ ప్రదర్శనలో మూడు విభాగాల్లో పోటీలు నిర్వహించగా, ప్రతీ విభాగంలోనూ పాఠశాల గర్వించదగిన స్థాయిలో విజయం సాధించింది. టీచర్ విభాగంలో సి.హెచ్.వికాషా, సహాయి విద్యార్థిని వై.రిషిక(6వ తరగతి) మరియు వ్యక్తిగత విద్యార్థి విభాగంలో విద్యార్థిని ఎ.శరణ్య సాయి(7వ తరగతి), ఉపాధ్యాయిని ఎ.శైలజ మొదటి స్థానం గెలుచుకుని, జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యారు. గ్రూప్ ప్రదర్శన విభాగంలో విద్యార్థులు సి.హెచ్.శ్రీజ(10వ తరగతి),ఎన్. సుదీప(10వ తరగతి), ఉపాధ్యాయుడు సి.హెచ్. శ్రీనివాస రావు రెండవ స్థానం సాధించారు. మొత్తం ఐదు స్థానాల్లో మూడు స్థానాలను గెలుచుకోవడం ద్వారా శ్రీ వివేకానంద పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు తమ ప్రతిభను మళ్లీ నిరూపించుకున్నారు. జిల్లా స్థాయి ప్రదర్శనలో విజయవిహారం సాగించాలన్న ఆశతో పాఠశాల యాజమాన్యం చైర్మన్ సి.హెచ్.వెంకటేశ్వర రావు, డైరెక్టర్ బి.ఎ.ఎస్.సరోజినీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.హెచ్.శైలూష ఉపాధ్యాయులకు, విద్యార్థిని, విద్యార్థులకు మరియుతల్లిదండ్రులకుఅభినందనలు తెలియజేసారు.

సూర్య

తూర్పుగోదావరి

శుక్రవారం,
3 జనవరి 2025



## ఆదిత్య ఐ.టి. విభాగంలో ప్రారంభమైన వర్క్‌షాప్



గండేపల్లి, మేజర్ న్యూస్ : ఆదిత్య యూనివర్సిటీ లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జనవరి 02 నుంచి జనవరి 07, 2025 వరకు ఐదు రోజులపాటు "ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్మెంట్" అనే వర్క్‌షాప్ ప్రారంభమైంది అని డిప్యూటీ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు.ఈ వర్క్‌షాప్‌కు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (%ూ్రూాణజ%) నుండి టెక్నికల్ ట్రైనర్ వర ప్రసాద్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ వర్క్‌షాప్ విద్యార్థులకు ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్మెంట్ యొక్క ఆధునిక విధానాలను, ప్రాక్టికల్ అనుభవాలను అందించడంతో పాటు, భవిష్యత్తులో వారు ఈ రంగంలో మరింత అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుంది.ప్రారంభ కార్యక్రమంలో ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం. శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి. శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్-అకాడెమిక్స్ డాక్టర్ ఎస్. రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి. సురేష్, డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ దోలా సంజయ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ మాకినీడి రాజా బాబు, మరియు ప్రోగ్రాం కోఆర్డినేటర్ జి. శివ సత్య ప్రసాద్ పాల్గొన్నారు.

## వట్టిగడ్డలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని వట్టిగడ్డ గ్రామంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం నిర్వహించారు. రాజవొమ్మంగి వైద్యాధికారి సుష్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ రుగ్మతులతో బాధపడుతున్న 65 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. ఎం ఎల్ హెచ్ పి లక్ష్మణ్, హెచ్.వి. రామా భాయ్, ఏ ఎన్ ఎం సన్యాసమ్మ, 104 డిఈఓ శ్రీనివాస్, కనకరాజు ఆశ వర్కర్లు అమ్మిరాజు, కుమారి, చెల్లయ్యమ్మలు సేవలు అందించారు.

## ఎస్టీ ఎస్టి అత్యాచారాల నిరోధకం చట్టం 4వ త్రైమాసిక డి.వి.ఎమ్.సి. సమావేశం

**- పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి, ఎస్పి నరసింహా కిషోర్, సభ్యులు**
**- ఎస్టీ ఎస్టీ అట్రాసిటీ ఘటనలు తగ్గడం పై కమిటీ సభ్యులు హర్షం**

**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** పౌర హక్కుల పరిరక్షణ చట్టం మరియు షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలు (అత్యాచారాల నిరోధకం చట్టం అట్టడుగు వర్గాలపై వివక్ష మరియు దౌర్జన్యాలను తొలగించే లక్ష్యంతో పర్యవేక్షణా, చట్టాల అమలు ఉండాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సాంఘిక సంక్షేమ శాఖ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశం కలక్టర్ అధ్యక్షతన నిర్వహించగా, జిల్లా ఎస్పి డి నరసింహా కిషోర్, డి ఆర్వో టి సీతారామ మూర్తి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎమ్ ఎస్ శోభారాణి, కమిటి సభ్యులు తాటికొండ బాలు, ఆరుగొలను చిన్న రాజు, రాచర్ల జాకబ్, ఆర్డీవోలు, అదనకు ఎస్పి డిస్పిలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసుల వాటికీ చెంది ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి సంబంధించి ఉత్తర్వులు జారీ చేసిన వాటికీ 48 గంటల్లో పరిహారం అందజేయాల్సి ఉంటుందన్నారు. అఘాయిత్యాల నివారణ కోసం అనువదించబడిన చట్టం లో కొత్తగా నిర్దేశించిన మార్గదర్శకాలు, వాటి అమలు చేస్తున్న తీరు పై సమీక్షించడం జరిగిందన్నారు. జిల్లాలో నమోదు అయిన కేసులు వాటికీ సంబంధించి దశల వారీ వివరాలు, నివేదికలు, చెల్లింపుల స్థాయి, ఎంత మొత్తం విడుదల చెయ్యడం పై సమగ్ర వివరాలు కమిటీ సమావేశం స్టేజ్ వారీగా సమర్పించాలని స్పష్టం చేశారు. కుల ధృవీకరణ పత్రాల కోసం వొస్తున్న అర్జీలు పరిష్కారం కోసం ఎక్కువ సమయం తీసుకోవడం పై ఆర్డీవో లని కలక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. భారత ప్రభుత్వం జారీ చేసిన



షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల (దౌర్జన్యాల నిరోధక) (సవరణ) రూల్స్, 2016 వెలుగులో, సవరించిన నిబంధనలను రాష్ట్రంలో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ, ఆమేరకు త్వరితగతిన పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని ఆదేశించారు. దీని ప్రకారం, అట్రాసిటీ బాధితులకు ఉపశమన మొత్తం రూ. 85,000/- నుండి రూ.8,25,000/- వరకు నేరాల స్వభావాన్ని బట్టి . సవరించబడిన మేరకు పరిహారం అందచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎస్టీ ఎస్సీల కు చెందిన పరిశోధన లో ఉన్నటువంటి , కోర్టుల పరిధిలో ఉన్న కేసులు త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సమావేశం లో కోరడం జరిగింది. వసతి గృహాలలో విధులు బాధ్యతలు విషయములో జవాబుదారీతనం ఉండేలా చూసుకోవాలన్నారు. ఈమేరకు క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి నివేదిక అందచేయాలని కలెక్టరు ఆదేశించారు. సభ్యులు చెప్పిన అంశాల వారీగా నివేదిక అందచేయాలని కలెక్టరు తెలిపారు. సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాలు, బాలికల గురుకుల పాఠశాల, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా వ్యవస్థ పటిష్ఠం చెయ్యలన్నారు.జిల్లాలో నివాసం ఉంటున్న సంచార జాతుల కుటుంబాలను గుర్తించి ఆదుకోవాలని, ఆదిశలో ఇప్పటికీ గుర్తించిన వారికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఇళ్ల స్థలం, డి ఆర్ డి ఎ ద్వారా ఉపాధి కల్పన కోసం ఎస్ హెచ్ జి గ్రూపు ఏర్పాటు చేపట్టాలని ఆదేశించారు.ఎస్పీ డి. నరసింహా కిషోర్ మాట్లాడుతూ, ఎస్సి ల అట్రాసిటీ కేసుల దర్యాప్తు, పరిష్కారం కోసం ఖచ్చితంగా ప్రతి నెల చివరి శనివారం మండల స్థాయి కమిటీ పౌర హక్కుల పై సమావేశం నిర్వహించాలన్నారు. వాటికీ సంబంధించి ముందస్తుగా తహసిల్దార్ షెడ్యూల్ నిర్ణయించి వాటిని స్టేషను హౌస్ అధికారికి సమాచారం అందించాలని కోరారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి సమగ్ర వివరాలు రూపొందించు కోవాలన్నారు. గత ఐదారు నెలలు కాలంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల తగ్గడం జరిగిందనీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 101 కేసులు విచారణ దశలో ఉన్నట్లు 2024 కి చెందిన 63 ఉన్నాయన్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎమ్ ఎస్ శోభారాణి మాట్లాడుతూ, 2016 నుంచి డిసెంబర్ వరకూ 170 కేసులు నమోదు కావడం జరిగినట్లు, అందులో 169 కి చెందిన ఒక కోటి 32 లక్షల, 30 వేలు పాక్షికంగా చెల్లింపు జరిగాయని, ఒక కేసు నేరారోపణ దశకు చెంది రూ 93,750 మంజూరు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో అదనపు ఎస్పి ఎన్ బి ఎమ్ మురళీ కృష్ణ, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్ , రాణి సుస్మిత , డిస్పిలు , ఇన్చార్జి డిపివో ఎమ్. నాగాలత, ఐసిడిఎస్ అధికారి కె విజయ కుమారి, సంక్షేమ శాఖ అధికారులు కే ఎన్ జ్యోతి, బి..శశాంక, వై శ్రీనివాస్ , ఎన్‌వివిఎస్ మూర్తి , తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 15 ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులకి మధ్యాహ్న భోజన పథకం

**- జిల్లాలో మధ్యాహ్న భోజన పథకాన్ని అందుకొనున్న 5425 మంది విద్యార్థినీ విద్యార్థులు**
**- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లాలో 15 జూనియర్ కళాశాలలో శని వారం జనవరి 4 నుంచి మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడం జరుగుతోం దని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి గురువారం ఒక ప్రకటనలో తెలియచేసారు. జిల్లా వ్యాప్తంగా అన్నీ ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని జూనియర్ కళాశాల లో కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏర్పాట్లు చేసినట్లు కలెక్టరు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న 5,425 మంది విద్యార్థినీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయనున్నట్లు తెలిపారు. జనవరి 4 వ స్థానికంగా ఉన్న శాసన సభ్యులు సమక్షంలో ఇంటర్ మీడియేట్ విద్యార్థులకి మధ్యాహ్న భోజన పథకాన్ని ఘనంగా ప్రారంభించడానికి చురుగ్గా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టరు తెలిపారు. జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలులో భాగంగా 12 కాలేజీలను సమీపంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులను అనుసంధానం చెయ్యడం జరిగిందనీ తెలిపారు. రాజమహేంద్రవరం జూనియర్ కళాశాలకు, ధవళేశ్వరం జెడ్పీ హై స్కూల్ ఆవరణలో ఉన్న జూనియర్ కళాశాల కు , రంగంపేట జెడ్పీ హై స్కూల్ ఆవరణలో ఉన్న జూనియర్ కళాశాలకు ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయటం జరుగుతుందని వెల్లడించారు.

పకడ్బందీగా జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయటం కోసం జిల్లా పాఠశాల విద్యా అధికారితో సంబంధిత జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సమన్వయం చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. సంబంధించిన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో సమన్వయం చేసుకోవడం, వండిన ఆహార పదార్థాలను ఆయా జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేయడం లో స్థానికంగా ఏర్పాట్లు చేసుకోవడం పై దిశా నిర్దేశనం చెయ్యడం జరిగిందని కలెక్టర్ పి ప్రశాంతి తెలియా చేశారు. ఈ మేరకు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జే వి వి సుబ్రహ్మణ్యం, జిల్లా పాఠశాల విద్యాధికారి కె వాసుదేవరావు కు కలక్టర్ సూచనలను ఇవ్వడం జరిగింది.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**- తహశీల్దార్ వెంకటలక్ష్మీ**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దాపురం మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, అలాగే భూ సమస్యల పరిష్కారానికే ఈ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ వెంకటలక్ష్మి తెలిపారు. దీనిలో భాగంగా మండలంలోని గురువారం ఆనూరు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు తహశీల్దార్ వెంకటలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ రైతులు దస్తావేజులలోను, వారి స్వాధీనంలో ఉన్న భూమి మరొకరికి రికార్డు అయితే మార్పు చేసి సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. భూములకు సంబంధించి యదార్ధ పరిస్థితులపై ప్రతీరైతు సహకరించవలసి ఉంటుందన్నారు. అవసరమైన సమయంలో నోటీసులు ఇచ్చి రైతులకు న్యాయం చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొత్త చక్రరావు, టిడిపి నాయకులు సింగన అరవింద్ కుమార్, గ్రూప్ టెంపుల్స్ ఇఓ సాయిప్రసాద్, గ్రామ సర్వేయర్, వీఆర్వోలు పద్మరాజు, వెంకటేశ్వరరావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు. ఈ గ్రామసభలో 18 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ కార్యాలయం తెలిపింది.

## కిశోర బాలబాలికల అభివృద్ధి, రక్షణే ప్రభుత్వ ధ్యేయం

**- ఐసిడిఎస్ పిడి కె.ప్రవీణ**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** కిశోర బాలబాలికల అభివృద్ధి, రక్షణే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా ఐసిడిఎస్ పిడి (జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ సాధికారిత అధికారిణి) కె.ప్రవీణ తెలిపారు. గురువారం పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలు నందు ఎంపిడిఓ డి.శ్రీలలిత అధ్యక్షతన సిడిపిఓ జి.ఉష ఆధ్వర్యంలో కిశోరి వికాసంపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐసిడిఎస్ పిడి కె.ప్రవీణ పాల్గొని మాట్లాడుతూ బాలల పరిరక్షణ కోసం ఎంతగానో కృషి చేయడం జరుగుతుందని కిశోరి వికాసం ద్వారా గ్రామస్థాయిలో బాలలతో గ్రూపులు ఏర్పాటు చేసి బాలల చట్టల పరిరక్షణ అంశాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరుగుతుందని, ఆమె తెలిపారు. ఎంపిడిఓ డి.శ్రీలలిత మాట్లాడుతూ నేటి సమాజంలో బాల్య వివాహాలు, బాలలపై వేధింపులు ఎక్కువవుతున్నాయని, బాలలను కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందని ఆమె తెలిపారు. ఎస్సై మౌనిక మాట్లాడుతూ బాలల పరిరక్షణ చట్టాలు, బాల్య వివాహాలు, వేధింపులపై అవగాహన కల్పించారు. సిడిపిఓ ఉష ఈ సందర్భంగా పలు అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డా.డి.చంద్రకిరణ్‌బాబు, పిఓ ఎన్‌ఐసి జె.విజయ, ఎం.సుధాకర్, తదితరులు మాట్లాడారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఉమ, చంద్రకళ, టి.వి.రమణ, సిహెచ్.వెంకటలక్ష్మీ, ఐసిడిఎస్ విస్తరణాధికారులు, వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాల్య వివాహాలు నిరోధించడానికి మండల స్థాయి అధికారులతో బాల్య వివాహాల నిరోధక కమిటి మరియు బాలల హక్కుల పరిరక్షణ కమిటిలను ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది.

## కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గ్రామీణ సాంప్రదాయ క్రీడ పోటీలు నిర్వహించిన జగ్గంపేట సర్కిల్ పోలీస్

**- ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, డీఎస్పీ శ్రీహరి రాజు**





**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు స్థానిక గోకవరం రోడ్డులో గల డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జగ్గంపేట సిఐ వైఆర్‌కె ఆధ్వర్యంలో జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి ఎస్సై లు రఘునాథరావు, శివ నాగబాబు, సతీష్ నేతృత్వంలో నిర్వహించిన గ్రామీణ సాంప్రదాయ క్రీడ పోటీలను జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ పాలకమండల సభ్యులు జ్యోతుల నెహ్రూ, పెద్దాపురం ఎస్‌డిపివో శ్రీహరి రాజు ముఖ్య అతిథిగా లు హాజరై పోటీలను ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి శాంతి కపోతాలను గాలిలోకి ఎగరవేశారు. అనంతరం ఎస్‌డిపివో మాట్లాడుతూ 2025 న్యూ ఇయర్, సంక్రాంతి సందర్భంగా ఇంత పెద్ద ఎత్తున గ్రామీణ క్రీడా పోటీలను ఏర్పాటుచేసిన సిఐ, ఎస్సైలను అభినందించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గ్రామీణ సాంప్రదాయ క్రీడలు కనుమరుగవుతున్న తరుణంలో ప్రభుత్వ సూచనలతో జగ్గంపేట సీఐ,ఎస్ఐ వైఆర్‌కె ఎస్సై లను ఆయన అభినందించారు. లిక్రీడా పోటీలకు ఓటమి ఉండదని ఒకసారి విజయం సాధించడం మరోసారి అపజయం పొందడం పరిపాటి అని అది నిజ జీవితంలో కూడా వర్తిస్తుందని ఓటమి చెందిన మరోసారి మళ్లీ విజయంతో ముందుకు సాగుతామనిలి అన్నారు. ప్రతి ఒక్కరు గ్రామీణ సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలని సంక్రాంతి సందర్భంలో జూదాలు, కోడి పందాలు ప్రోత్సహించకుండా ఇంతటి చక్కటి వాతావరణం లో 6 రోజులపాటు నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయకుండా మీ ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, ఎంపీపీ తోట రవి, అత్తులూరి నాగబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పోతుల మోహనరావు, కందుల చిట్టిబాబు, చదరం చంటి బాబు, జీను మణిబాబు, అడబాల వెంకటేశ్వరరావు, సిడిపిఓ పూర్ణిమ, సర్పంచులు అడబాల రామాంజనేయులు, బుసాల విష్ణు ఇతర నియోజక వర్గ ప్రముఖులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ లు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, వివిధ పార్టీల నాయకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలో విభిన్న ప్రతిభా వంతులకు మౌళిక సదుపాయాలు

**- జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఏర్పాటు**
**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాజ్యాంగం ప్రకారం విభిన్న ప్రతిభా వంతులకు సమాజంలో వారి అవ సరాలను తగిన విధంగా మరింత మెరుగ్గా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత అన్నారు. స్థానిక జియోన్ బ్లైండ్ పాఠశాలలో లాటరీ క్లబ్ ప్రెసిడెంట్ తోట సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యా యమూర్తి గంధం సునీత పాల్గొని విద్యార్థులకు 60 మంది విభిన్న ప్రతిభావంతుల విద్యార్థుల కు దుప్పట్లు, తల దిండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి గంధం సునీత మాట్లాడుతూ రా జ్యాంగం ప్రకారం విభిన్న ప్రతిభా వంతులకు సమాజంలో వారి అవసరాల ను తగిన విధంగా మరింత మెరుగ్గా మౌలిక సదుపాయాలు తీర్చాలని లక్ష్యంతో గౌరవ హైకోర్టు చీఫ్ జస్టిస్ వారు ఆదేశాలు జారీ చేసి ఉన్నారన్నారు. అందులో భా గంగానే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఉమ్మడి జిల్లాలోని కాకి నాడ, డాక్టర్ బి.ఆర్ అం బేద్కర్ కోనసీమ, తూర్పుగో దావరి, అల్లూరి సీతారామ రాజు జిల్లాల పరిధిలోగల విభిన్న ప్రతిభావంతులు ఉం డే పాఠశాలలను, సంస్థలను డీఎల్ఎస్ ఏ సెక్రటరీ, సంబంధి త ఇతర జ్యుడీ షియల్ అధికారులతో సందర్శించి వారికి అవసరమయ్యే సర్జరీ పరికరాలు ఇతర ఎక్విప్మెంట్ సంబం ధించి నివేదికను హైకోర్టు వారి కి అందజేయడం జరిగింద న్నారు. అందులో భాగంగానే నేడు దాతలు సహకారంతో గతంలో లోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రియదర్శిని ఆశ్రమాన్ని సందర్శించి దుప్పట్లు, తలదిం డ్లు, విభన్న ప్రతిభావంతుల విద్యార్థులకు అందజేసామన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వారు అవసరమైన కళ్లద్దాలను అందిస్తా మని ముందుకు రావడం జరిగిందన్నారు. చిన్న చిన్న ఆపరేషన్లకు సంబంధించి ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేస్తా రని తెలిపారు. సామాజిక బా ధ్యతతో రోటరీ క్లబ్ విభిన్న ప్రతి భావంతుల విద్యార్థులకు వారి అవసరాలు మేరకు బ్లాం కెట్స్, పిల్లోస్, మ్యాట్స్ ను అం దజేశారని వారికి ధన్యవాదా లు తెలియజేస్తున్నామన్నారు. సమాజంలో మా వంతు సేవ ను చేసేందుకు గౌరవ హైకోర్టు వారు ఈ అవకాశాన్ని కల్పించి నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. సమాజంలో భాగమైన విభిన్న ప్రతిభావంతుల అవసరాలు తీర్చేందుకు దాతలు పెద్ద మనసుతో ముందుకు వచ్చి ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా వారికి భవి ష్యత్తులో ఈ విద్యార్థులకు మంచి జీవితం ఉంటుందన్నారు. గౌరవ సుప్రీంకోర్టు వారి ఆదేశా లు ప్రకారం, హైకోర్టు గౌరవ చీ ఫ్ జస్టిస్ వారి సూచనల మేర కు శారీరక సామర్థ్యము లోపం తో ఉన్న చెవిటి మూగ, ఇతర అంగ వైకల్యాలతో బాధపడే పిల్లలకి బోధన చేస్తున్న పాఠశా లలను, సంస్థలను పర్యవేక్షిం చడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. ప్రత్యేక అవసరాల గల పిల్లలని గుర్తించి వారికి పరీక్షలు చేయించడం, ఆ మేరకు అవసరమైనా శస్త్ర చికిత్సలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.. ఇదే క్రమంలో గత వారం ప్రియదర్శిని సంస్థను సందర్శించి వైద్య పరీక్షలు చేయించినట్లు ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించే క్రమంలో చర్యలు తీసుకోవడం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్ బాబు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తోట సుబ్బారావు, హెడ్ మాస్టర్, జి. జాన్ మోసెస్, సామాజిక వ్యక్త, యోగా గురు, గాలి సర్వేశ్వ రరావు, ఆర్యాపురం కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్, పడాల శ్రీనివాస్, ప్రముఖ పారిశ్రామిక వేత్త, వంగల వెంకట అప్పారావు, ఈ గిల్స్ స్కూల్ ఎండి, దొమ్మేటి పద్మ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఏ సిటీ సైన్స్ జిల్లా రంగవల్లికల పోటీలో సామర్లకోట ప్రతిభ విద్యానికేతన్ ప్రథమ స్థానం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఏ సిటీ సైన్స్ సెంటర్ వారి ఆధ్వర్యంలో పెద్దాపురంలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ అంశంతో కూడిన రంగవల్లికల పోటీలలో సామర్లకోట పట్టణ ప్రతిభావిద్యానికేతన్ 8వ తరగతి కి చెందిన కె. అవంతిక, సిహెచ్. విద్యా జ్యోత్స్న, సిహెచ్. దీపాంజలి విద్యార్థినుల బృందం ప్రదర్శించిన ఇస్రో- పి.ఎస్.ఎల్.వి.(60) మిషన్ సక్సెస్ ఫుల్ అనే అంశంతో వేసిన రంగవల్లిక జిల్లా స్థాయిలో ప్రారంభంలో నిలిచింది. అదేవిధంగా సామర్లకోట మండల స్థాయిలో స్థానిక బచ్చు ఫౌండేషన్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి శాస్త్రీయ వైజ్ఞానిక ప్రదర్శనలో 8వ తరగతి విద్యార్థిని సిహెచ్. దీపాంజలి ప్రదర్శించిన గణిత అంశం కూడా ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ విజయాలను సాధించిన విద్యార్థినులను పాఠశాల కరస్పాండెంట్ ఎస్. వి. వి.జి. ప్రకాష్ ప్రత్యేకంగా అభినందిస్తూ, పాఠశాల స్థాయిలో తాము అందించే అత్యుత్తమ విజ్ఞానానికి వివిధ పోటీలలో మా విద్యార్థులు సాధించే విజయాలే నిదర్శనం అని సంతోషంతో తెలియజేశారు. పతకాలను సాధించిన విద్యార్థినులను పాఠశాల డైరెక్టర్ సుధారాణి ప్రకాష్ ప్రిన్సిపాల్ టి. సునీత వైస్- ప్రిన్సిపాల్ పి. శ్రీ గౌరీ ఉపాధ్యాయునీ- ఉపాధ్యాయులు అభినందించారు.

## "సూర్య" కథనానికి స్పందన

**- భోగాపురం గ్రామ రైతులకు సకాలంలో నీరందిస్తాం**
**- పిఠాపురం వ్యవసాయ శాఖ అధికారులు**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం మం డలం భోగాపురం గ్రామంలో సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న రైతుల ఆవేదనపై నేటి దినపత్రిక "సూర్య" దినపత్రికలో "పంటలకు నీరు లేక అన్నదాత కన్నీరు" అనే శీర్షిక వచ్చిన కథనంపై వ్యవసాయ శాఖ అధికారులు స్పందించారు. పిఠాపురం మండలం రాపర్తి, భోగాపురం గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి పంట పొలాలను పరిశీలించారు. ఈ మేరకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. ది.02 జనవరి 2025 న జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. విజయకుమార్ పిఠాపురం మండలంలోని భోగాపురం మరియు రాపర్తి గ్రామములను సందర్శించి నీటిపారుదల సమస్యలపై క్షేత్ర సందర్శన చేసి రైతులతోను మరియు నీటిపారుదల శాఖ అధికారులతోను చర్చించినట్లు పేర్కొన్నారు. రాపర్తి చెరువు నుండి భోగాపురం పంట పొలాలకు నీరు సక్రమంగా అందక పోవటాన్ని గమనించి కాలువలను శుభ్రం చేసి సకాలంలో త్వరితగతిన నీరు అందించేలా తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరామన్నారు. కొత్తగా ఎవరు కూడా నారుమళ్లు వేయవద్దని, వెదజల్లు పద్ధతి ద్వారానే సత్వరం వరి సాగు చేయలసినదిగా రైతులకు సూచించినట్టు తెలిపారు. దాళ్వా సీజను ముందుకు జరిపినట్లైన మూడవ పంటగా అపరాలు వేసుకొన్నటైన రైతులకు అదనపు ఆదాయమే కాకుండా అపరాల సాగువలన భూసారం పెరుగుతుందని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం వ్యవసాయ శాఖ అధికారి పి.స్వాతి, వీ ఏ ఏ భోగాపురం చంద్రశేఖర్, స్థానిక రైతులు అడపా వెంకటరమణ, కట్టా నూకరాజు, ఇనకొండ కృష్ణంరాజు, నామా కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ కార్యాలయం పరిశీలించిన తహాశీల్దార్



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో స్థానిక మెయిన్‌రోడ్‌లోని వేముల వారి సెంటర్ వద్ద నూతనంగా నిర్మించిన వీఆర్వోల కార్యాలయాన్ని గురువారం పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో గ్రామ చావిడి ఇక్కడ ఉండేదని, ఇప్పుడు జిల్లా కలెక్టర్, ఆర్డీఓల ఆదేశాల మేరకు వీఆర్వో కార్యాలయం ను ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందని, ప్రతీరోజు ఈ కార్యాలయం వద్ద పట్టణంలోని వీఆర్వోలు, వీఆర్ఏలు పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటారని, తహశీల్దార్ వెంకటలక్ష్మీ తెలిపారు. ఆమె వెంట ఆర్ఐ రమణ, వీఆర్వోలు కిరణ్, సునిత, భరత్, నరేష్, సులోచన, తదితరులు ఉన్నారు.

## ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి - డాక్టర్ కామరాజు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కుల, మతాలకు అతీతంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగ నూతన సంవత్సరమని, కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ బెజవాడ కామరాజు పేర్కొన్నారు. స్థానిక సర్పవరం జంక్షన్‌లో న్యూరాలజీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర కేకును డాక్టర్ కామరాజు కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మానసిక ఒత్తిడి తగ్గించుకోవాలని అన్నారు. ఇందుకుగాను శారీరక వ్యాయామంతోపాటు శరీరానికి శక్తినిచ్చే ఆహార పదార్థాలను తీసుకోవాలని డాక్టర్ కామరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, యడవల్లి కృష్ణ, రాజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు

**- సిఐ ప్రశాంత్ కుమార్**



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలంలో ప్రతీ గ్రామంలో సిసి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని సిఐ ప్రశాంత్ కుమార్ తెలిపారు. పేరూరు వై.జంక్షన్, కోడూరుపాడు, గుడ్డివానిచింత, దేవగుప్తం, మొగలమూరు, అల్లవరం, బెండమూర్లంక, కొమరగిరిపట్నం సెంటర్, ఓడలరేవు ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు స్థానికులతో మాట్లాడడం జరిగిందని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు తావు ఉండదని సిఐ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హరీష్ కుమార్‌తోపాటు స్థానికులు, పెద్దలు, వర్తక సంఘం సభ్యులు ఉన్నారు.

# జెఎన్టీయుకెలో "ఫ్రీబుల్..ద బుక్ బఫే"







**కాకినాడ, మేజర్‌న్యూస్:** జెఎన్‌టియుకె ప్రాంగణంలో ది.02.01.2025 గురువారం సాయంత్రం డా.బి.ఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ నందు విద్యార్థుల సౌకర్యార్థం ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్‌జి.మురళీకృష్ణ ఆలోచనతో ఏర్పాటుచేసిన "ఫ్రీబుల్...ద బుక్ బఫే" కార్యక్రమాన్ని ప్రారంభించారు. యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ.కెవి.రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావులు విచ్చేశారు.

ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ మాట్లాడుతూ ఫ్రాన్స్ దేశంలోని ఓపెన్ లైబ్రరీని స్ఫూర్తిగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రపంచ నాయకులు అందరూ గొప్ప పాఠకులని, ప్రస్తుత తరుణంలో పేస్‌బుక్‌కు అలవాటుపడిన విద్యార్థులు పుస్తక పఠనాన్ని విస్మరిస్తున్నారన్నారు. పుస్తక పఠనంపై ఆసక్తి కలిగించేలా ఈ ఫ్రీబుక్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు, నగర ప్రముఖులు, అధ్యాపకులు అందజేసిన సాధారణ మరియు సాంకేతిక పుస్తకాలను డా. బి.ఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ రీడింగ్ రూమ్ నందు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. క్యాంపస్‌లో రెండు మూడు చోట్ల ఈ కార్యక్రమాన్ని చేపడతామని, అలాగే అనుబంధ కళాశాలల్లో కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టేలా తగిన చర్యలు చేపడతామన్నారు. కేవలం పుస్తకాలే నన్ను ఉన్నత స్థాయికి తీసుకువచ్చాయని ఎలాన్ మస్క్ పేర్కొన్నారన్నారు. ఎగరడానికి పక్షులకు రెక్కలు ఎలాగో...ఎదగడానికి మనుషులకు పుస్తకాలు అలాగేనని పేర్కొన్న డా విన్సీ మాటలను గుర్తుచేశారు. పుస్తకాలు లేని భవన సముదాయానికి చక్రవర్తిగా కన్నా పుస్తకాలు ఉన్న పూరి గుడిసెకు కాపలాదారుగా ఉండడమే సంతోషం అన్నదే తెలుగువాడి డిఎన్‌ఏ అని ఆయన పేర్కొన్నారు. ఈ పుస్తకాలను ప్రతీరోజు లైబ్రరీలో చదువుకోవచ్చునని, అలాగే ప్రతీ శనివారం ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తమకు నచ్చిన రెండు పుస్తకాలను విద్యార్థులు ఉచితంగా తీసుకుని మిగిలిన రోజులలో చదువుకునేందుకు తీసుకువెళ్లవచ్చునన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు విభిన్న రంగాలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంటాయని, వీటి ద్వారా విద్యార్థులకు సమాజం పట్ల మరియు సాంకేతిక అంశాలపై అవగాహన పెంపొందించుకునేందుకు అవకాశం కలుగుతుందన్నారు. రెక్టార్ ప్రొ.కెవి.రమణ మాట్లాడుతూ ఏదైనా అంశం గురించి తెలుసుకోవాలంటే లైబ్రరీకి వెళ్లకుండా స్మార్ట్ ఫోన్‌పై ఆధారపడుతున్నారన్నారు. విద్యార్థులు పుస్తక పఠనంపై దృష్టి సారిస్తే జ్ఞానాన్ని సముపార్జించడంతో పాటు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునన్నారు. పుస్తక సేకరణను ఒక అలవాటుగా మార్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు ప్రొ.పి.సుబ్బారావు, ప్రొ. కె.రాము, ప్రొ. ఏ.ఎం.ప్రసాద్, ప్రొ. ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్, మాజీ ఉపకులపతి ప్రొ. జి.వి.ఆర్.ప్రసాద రాజు, అసిస్టెంట్ లైబ్రేరియన్ బి.వెంకటేశ్వరరావు, బోధన మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి నారీ సంఘం (పిఎన్‌ఎస్) ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**- విజేతలకు బహుమతులు అందజేత**





**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రగతి నారి సంఘం (పిఎన్‌ఎస్) రాష్ట్ర కమిటీ జనవరి 2 నుండి 6వ తేది వరకు సంక్రాంతి ముగ్గులు పోటీలు నిర్వహించాలని పిలుపులో భాగంగా పిఎన్‌ఎస్ కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాకినాడ శాంతినగర్‌లో సంక్రాంతి ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి వరలక్ష్మి, వి.మంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, ఆంధ్రప్రదేశ్లో మద్యపాన నిషేధం అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా కాకినాడ శాంతినగర్ మహిళలు పోటీలలో పాల్గొనగా అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎన్‌ఎస్ కమిటీ సభ్యులు బి.పద్మ, ఆర్.పద్మ, రమ్య సాయి, సునీత, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపురం డివిజన్‌లో 19,926 ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఓటర్లు



**పెద్దాపురం,మేజర్ న్యూస్ :** పెద్దాపురం డివిజన్ పరిధిలో 19,926 మంది ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఓటర్లుగా నమోదు చేసుకున్నారని, ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ డివిజన్ పరిధిలోని గండేపల్లి మండలంలో (2 పి.ఎస్.లు) పురుషులు 946, స్త్రీలు 400 గ్రాడ్యుయేట్ ఓటర్లుగా నమోదు చేసుకున్నారని, జగ్గంపేట మండలంలో (3 పి.ఎస్.లు) పురుషులు 1286, స్త్రీలు 602 గ్రాడ్యుయేట్ ఓటర్లుగా, కిర్లంపూడి మండలంలో (2 పి.ఎస్.లు) పురుషులు 1021, స్త్రీలు 429 గ్రాడ్యుయేట్ ఓటర్లుగా, కోటనందూరు మండలంలో (2 పి.ఎస్.లు) పురుషులు 836, స్త్రీలు 336, ఇతరులు 1 గ్రాడ్యుయేట్ ఓటర్లుగా, పెద్దాపురం మండలంలో (6 పి.ఎస్.లు) పురుషులు 2395, స్త్రీలు 1407 గ్రాడ్యుయేట్ ఓటర్లుగా, ప్రత్తిపాడు మండలంలో (2 పి.ఎస్.లు) పురుషులు 827, స్త్రీలు 415 గ్రాడ్యుయేట్ ఓటర్లుగా, రౌతులపూడి మండలంలో (2 పి.ఎస్.లు) పురుషులు 659, స్త్రీలు 250 గ్రాడ్యుయేట్ ఓటర్లుగా, శంఖవరం మండలంలో (2 పి.ఎస్.లు) పురుషులు 605, స్త్రీలు 265 గ్రాడ్యుయేట్ ఓటర్లుగా, తొండంగి మండలంలో (2 పి.ఎస్.లు) పురుషులు 1327, స్త్రీలు 504 గ్రాడ్యుయేట్ ఓటర్లుగా, తుని మండలంలో (5 పి.ఎస్.లు) పురుషులు 2144, స్త్రీలు 1350 గ్రాడ్యుయేట్ ఓటర్లుగా, ఏలేశ్వరం మండలంలో (3 పి.ఎస్.లు) పురుషులు 1245, స్త్రీలు 675, ఇతరులు 1 గ్రాడ్యుయేట్ ఓటర్లుగా నమోదు చేసుకున్నారని, మొత్తం డివిజన్ పరిధిలో 19,926 మంది ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్లు కలరని ఆర్డీఓ శ్రీరమణి తెలిపారు.

## ఎమ్మెల్యే శిరీష దేవి సమక్షంలో..250 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక





రంపచోడవరం, మేజర్ న్యూస్ : వైసిపి పార్టీని వీడి రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ ఆధ్వర్యంలో 250 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో గురువారం చేరాయి. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, ఎమ్మెల్యే శిరీష దేవి విజయభాస్కర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, వారి నాయకత్వం నచ్చి వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో అడ్డతీగల మండలం ధాన్యం పాలెం, సోమన్నపాలెం, డి.భీమవరం పంచాయితీలకు చెందిన ప్రజలు చేరారని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రంపచోడవరం నియోజవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ ముందుగా రాష్ట్రం, నియోజకవర్గం ప్రజలందరికీ మరొక్కసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ఎమ్మెల్యేగా తాను రంపచోడవరం నియోజకవర్గం పరిధిలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి అడ్డతీగల మండలం నుంచి మూడు పంచాయతీలు నుంచి 250 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం చాలా అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే శిరీష దేవి, విజయభాస్కర్ వైసీపి పార్టీని వీడినవారికి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఎంపీటీసీ నడిపల్లి లోవరాజు, వైస్ ప్రెసిడెంట్ మాకవరపు సత్యనారాయణ, వార్డు మెంబర్లు అన్నిక లక్ష్మి, లోత లింగేశ్వరి, రాయుడు వెంకట కృష్ణ, ఎం.బాబురావు, మాగంటి సత్తిబాబు, మాకవరపు సూర్యనారాయణ, ఎం.ఎల్లారావు, చెక్కరామయ్యమ్మ, మాకవరపు అఖిల, తోకల నాగేశ్వరరావు, కె.శ్యామలరావు, చల్లా సాంబశివరావు, దాగర లక్ష్మి కాంతం, వాసిరెడ్డి చంద్రావతి, కే.దుర్గ, వీరకోట నారాయణమ్మ, బచ్చల సరస్వతి ఇలా 250 కుటుంబాల వారికి తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీలో చేర్చుకోవడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల సమయంలోనే ఎప్పటినుంచో రోడ్డు సదుపాయం సక్రమంగా లేని అడ్డతీగల నుంచి డి.భీమవరం మీదుగా రాజవొమ్మంగికి వెళ్లే రహదారికి తారు రోడ్డును మంజూరు చేయించడంతో ఇలా చాలా ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుండడం చూసి అడ్డతీగల మండలంలో ఈ మూడు పంచాయతీలకు చెందిన ప్రజలు పార్టీలో చేరడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యేగా తాను ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, తోడుగా ఉంటూ కష్టాల్లో నావంతు సహాయంగా ఉంటానన్నారు. గత వైసిపి పార్టీ లాగా అరాచకాలకు, అన్యాయాలకు తావు లేకుండా పరిపాలన చేస్తానన్నారు. ఇంకా ఎవరైనా పార్టీలో జాయిన్ అయ్యే ఉద్దేశం ఉంటే రావాలనీ అన్నారు. అదేవిధంగా రంపచోడవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ భాస్కర్ మాట్లాడుతూ వైసీపీ పార్టీ ఎమ్మెల్సీ అనంత బాబు మా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు బాధపెట్టినట్టు మేము మా పాలనలో ఎవరికీ ఇబ్బంది పెట్టమని వారిలాగా హత్య రాజకీయాలు చేయమని అన్నారు. ఈ మధ్య ఎమ్మెల్సీ అనంతబాబు మాజీ డమ్మీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మీడియా ముందుకు వచ్చి పార్టీ ఓటమిని చూసినవారు మతిస్థిమితం కోల్పోయి కల్లబొల్లు కబుర్లు చెబుతూ మీడియాలో మాపై అబద్ధపు ప్రచారాలు చేయడం చూసి ప్రజలు చూసి నవ్వుకుంటున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన ఈ తక్కువ కాలంలోనే ఎమ్మెల్యేగా శిరీష దేవి చేస్తున్న మంచి పనులకు ప్రజలందరూ మద్దతు పలుకుతూ ఈరోజు ఇంతమంది మా పార్టీలో జాయిన్ అవ్వడం మా మంచి పనులకు, మా పార్టీ విధానానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బీర బాలయోగి, రంపచోడవరం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్, సలాది బాపురాజు, మాజీ సర్పంచ్ వై.నిరంజనీ దేవి, కంభం కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో... "కల్చర్" మారుతుంది

**- హాట్ టాపిక్‌గా మారిన నూతన సంవత్సర వేడుకల ప్రదర్శన (ఈవెంట్)**
**- మహిళల అర్ధనగ్న ఫోటోలతో ప్రధాన రహదారిపై భారీ ఫ్లెక్సీలు**
**- పవన్ కళ్యాణ్ కు అప్రతిష్ట తేవద్దు అంటున్న జనసైనికులు**




**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మిక కేంద్రం పిఠాపురంలో క్రమక్రమంగా కల్చర్ మారుతుంది. నూతన సంవత్సర వేడుకల పేరుతో పిఠాపురం గొల్లప్రోలు ప్రధాన రహదారి ప్రక్కన ఒక ప్రైవేట్ స్థలంలో నిర్వహించిన ప్రత్యేక ప్రదర్శన (ఈవెంట్ ) నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారింది. నూతన సంవత్సర వేడుకల పేరుతో సినీ గ్లామర్ ప్రదర్శన అంటూ... ప్రధాన రహదారిపై అశ్లీలత ప్రదర్శించేలా మహిళల అర్ధనగ్న ఫోటోలతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి భారీ ప్రచారం నిర్వహించడంతో ఆ ఫ్లెక్సీలను చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. మరికొందరైతే... ఆధ్యాత్మిక కేంద్రం పిఠాపురంలో "కల్చర్" మారుతుంది అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేడుకలను జరుపుకోవడం వరకు తప్పులేదు కానీ... ఒక్కొక్క ప్రాంతానికి ఒక విధమైన సాంప్రదాయం ఉంటుందని, ఇలాంటి వేడుకలను ప్రాంతాన్ని బట్టి నిర్వహించుకోవాలని, దక్షిణ కాశీగా ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న పిఠాపురం వంటి ప్రాంతంలో... సనాతన ధర్మ పరిరక్షణకు పాటుపడుతున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలో... ఇలాంటి అర్ధనగ్న ప్రదర్శన వేడుకలను నిర్వహించడం సమంజసం కాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీలు ప్రక్కనే ఈవెంట్ ఫ్లెక్సీలు కట్టడంపై అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. అసలు ఇలాంటి ప్రదర్శనలకు అవకాశం కల్పించింది ఎవరు? అనుమతులు ఇచ్చింది ఎవరు? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇలాంటి ప్రదర్శనలు ఏర్పాటు చేసి పవన్ కళ్యాణ్ కు అప్రతిష్ట తేవద్దని జనసైనికులు కోరుతున్నారు.

## టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ విజేత.. వెటర్నర్ క్రీడాకారుడు చిట్టెల గంగాధరరావు

**- వయస్సు మీరినా తగ్గని ఉత్సాహం అభినందించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** విజయవాడ ఫన్ టైం క్లబ్ ఇండోర్ ఆడిటోరియంలో జరిగిన 9వ ఏపీ స్టేట్ మాస్టర్స్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ లో ఏలూరు నివాసి చిట్టెల గంగాధరరావు 70 ప్లస్ పురుషుల విభాగంలో ఛాంపియన్ గెలవడం ద్వారా యువ క్రీడాకారులకు స్ఫూర్తి దాయకంగా నిలిచారని జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి అభినందించారు. ఇటీవల విజయవాడ ఫన్ టైం క్లబ్ ఇండోర్ ఆడిటోరియంలో జరిగిన 9వ ఏపీ స్టేట్ మాస్టర్స్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్‌లో వెటరన్ విభాగంలో విజేతగా నిలిచిన గంగాధర రావు జిల్లా కలెక్టర్ ని బుధవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాశానికి, శారీరక దారుఢ్యానికి ఎంతో తోడ్పాటు నిస్తాయన్నారు. నేటి యువత ఆధునిక పోకడలకు, కంప్యూటర్ ఆటలకి పరిమితం అవ్వడం వల్ల శారీరక ఆరోగ్యానికి దూరం అవుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి వెటరన్ టేబుల్ టెన్నిస్ సింగల్ విభాగంలో 70o కేటగిరీలో ట్రోఫీ కైవసం చేసుకుని విజేతగా నిలిచిన గంగాధరరావు యువతకు , ఔత్సాహిక క్రీడాకారులకు స్ఫూర్తి దాయకంగా నిలవడం అభినందనీయమని ప్రశంసించారు. నిరంతరం వయస్సును కూడా లెక్క చేయకుండా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో జరిగే వెటరన్ విభాగంలో క్రీడల్లో రాణించి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకంగా నిలవడం విశేషం అన్నారు. ఇటీవలి విజయవాడలో జరిగిన 9 వ రాష్ట్ర స్థాయి వెటరన్ టేబుల్ టెన్నిస్ సింగల్ విభాగంలో 70o కేటగిరీలో ట్రోఫీ లో పాల్గొనడంతో పాటు డిసెంబర్ 8 న విశాఖపట్నం రైల్వే ఇండోర్ స్పోర్ట్స్ ఎన్క్లేవ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలోను, డిసెంబర్ 1న విశాఖపట్నం నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలో వెటరన్ టేబుల్ టెన్నిస్ సింగల్ విభాగంలో పాల్గొని విజేతగా నిలిచి పలువురు ప్రశంసలు అందుకోవడం జరిగిందని వెటరన్ టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు చిట్టెల గంగాధరరావు తెలిపారు.

## మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం



ఏలూరు,మేజర్‌న్యూస్: మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజనాల మాట్లాడుతూ భారతదేశానికి ఆర్థిక సంస్కరణల అమలు చేసి దేశాన్ని ప్రపంచంలోనే అత్యున్నత స్థానంలో తీసుకువెళ్లిన గొప్ప ప్రధానిగా జాతీయ ఉపాధి హామీ పథకం సమాచార హక్కు చట్టం తీసుకువచ్చారని అతి నిరాడంబర అయినటువంటి జీవితం గడిపిన ప్రధానిగా ఆయన సేవలనుకొనియాడారు. ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి దేశానికి తీరనిలోటని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీలు గౌడు రంగబాబు,దండు బోయిన చంద్రశేఖర్ ,బ్లాక్ వన్ అధ్యక్షులు చెక్క గుప్తా ,బ్లాక్ టు అధ్యక్షులు లంక రామ్మోహన్, నగర నాయకులు ప్రతాప సుబ్రహ్మణ్య శర్మ ,సాదే బాబు ప్రసాద్ తీద సత్యనారాయణ, కిసాన్ సెల్ అధ్యక్షులు కొమ్మన సాంబశివరావు, వేల్పులవెంకటేశ్వరరావు, రంభ కిషోర్ ,వల్ల కవి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు,పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## ఎంపి ఉదయ్, ఎమ్మెల్యేలు నానాజీ, చినరాజప్పలకు ఎపిఎన్‌జిజివో నూతన సంవత్సర శుభాకాంక్షలు







**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా గురువారం పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్‌ని ఉమ్మడి తూ.గో.జిల్లా ఎన్‌జిజివో అధ్యక్షులు గుద్దటి రామ్మోహన్, జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఎమ్మెల్యేలు పంతం నానాజీ, నిమ్మకాయల చినరాజప్ప లను మర్యాదపూర్వకంగా కలిసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూ.గో.జిల్లా ఎన్‌జిజివో అధ్యక్షులు గుద్దటి రామ్మోహన్, జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్, జిల్లా సహాధ్యక్షుడు మట్టపర్తి వెంకటేశ్వర రావు, కాకినాడ టౌన్ ఎన్‌జిజివో అధ్యక్షులు అరదాడి సత్తిరాజు, కార్యదర్శి ఎరుబండి రామకృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి నరేష్, ఆర్ & బి ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ద్వారకా తిరుమల సెక్షన్ పరిధిలో కరెంటుకు అంతరాయం

ద్వారకా తిరుమల,మేజర్ న్యూస్: సెక్షన్ పరిధిలోని ద్వారకా తిరుమల సెక్షన్ పరిధిలోని 33/11 కెవి సబ్ స్టేషన్ లోని 11 కెవి ఎంహెచ్‌క్యూ లీడర్ న్యూ బ్రేకర్ వెరిఫికేషన్ ,మరమత్తులు, చెట్లు నరుకుట శుక్రవారం ఉ 8 గంటల నుండి సాయంత్రం 4 వరకు కరెంట్‌కి అంతరాయం కలుగును. కవున ద్వారకా తిరుమల,కొమ్ముగూడెం లక్ష్మి పురం,దొరసానిపాడు,గుండుగోలను కుంట కాలనీ, రాళ్ళకుంట, సత్తెనగూడెం గ్రామాలకి కరెంట్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే ఎం.అంబేద్కర్ తెలియజేశారు.

## వైసిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ ఆఫీస్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు, నియోజక వర్గ ఇంఛార్జి గుడాల గోపీకి ,మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు లకు,న్యాయ వాది వైఎస్ఆర్ సీపీ మహిళా స్టేట్ జాయింట్ సెక్రెటరీ కర్రా జయ సరిత. నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియ చేశారు,

న్యాయ వాది వైఎస్ఆర్ సీపీ మహిళా విభాగం స్టేట్ జాయింట్ సెక్రెటరీ కర్రా జయ సరిత. జన్మదినం కావడంతో పార్టీ ఆఫీసులో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకు రాళ్లు పలువురు పాల్గొన్నారు,